15% ఫిట్‌మెంట్‌తో ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి.ని ఇవ్వాలని తెలియజేయుట జరిగింది. పై విషయాలన్ని పరిశీలించి బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి. ఇచ్చుటకు డి.ఒ.టి. స్పందించి డి.పి.ఇ. ద్వారా గైడ్ లైన్స్ విడుదల చేయించాలి. దీనిని సాధించుటకు తేది. 16-3-2017న దేశవ్యాప్తంగా ఎన్.ఎఫ్.టి.ఇ. లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ నిర్వహించినది. మన మందరము అంటే ఎగ్జిక్యూటీవ్ నాన్ ఎగ్జిక్యూటీవ్ అనే తేడా లేకుండా 3వ పి.ఆర్.సి.ని గూర్చి కలిసి పోరాటాలు చేసి సాధించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఎగ్జిక్యూటీలకు వేసిన 3వ వేతన సవరణ కమిటీ 15 % ఫిట్‌మెంట్‌తో 3వ పి.ఆర్.సి.ని ఇవ్వాలని డి.ఒ.టి.కి నివేదిక ఇచ్చింది. నివేదిక రాగానే డిపార్టుమెంట్‌తో చర్చలు జరిపిన తర్వాత 3వ పి.ఆర్.సి. వస్తుంది.

9. లాంగ్ స్పాన్ పే స్కేలు లేని కారణంగా 24 వేలకు పైగా ఉద్యోగులు స్టాగినేషన్‌లో ఉండిపోయారు. వారికి న్యాయం 3వ పి.ఆర్.సి. ద్వారానే జరగగలదని తెలియజేసినారు.

ఏది ఏమైనా కొందరు పనిగట్టుకొని బి.ఎస్.ఎన్.ఎల్. ఉండదని ప్రచారం చేస్తున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.కు కొన్ని ఇబ్బందులు ఉన్నవన్నది వాస్తవమే. భయపడాల్సిన అవసరం లేదు.

II. సర్కిల్ కార్యవర్గ సమావేశములు తేది. 05-03-2017న నల్గొండ పట్టణములో కా॥ టి. నరేందర్ గారి అధ్యక్షతన జరిగినవి. సర్కిల్ కార్యదర్శి నివేదిక తర్వాత ట్రాన్స్‌ఫర్ పాలసీ మరియు జిల్లాలలోని సమస్యలపై చర్చ జరిగింది. అదిలాబాద్‌కు గత కొంత కాలం నుండి రెగ్యులర్ జి.ఎం. గారు లేరు. దాని వల్ల సభ్యుల సమస్యలు పరిష్కరింపబడుట లేదని, నిజామాబాద్ జి.ఎం. గారు సమస్యలు పరిష్కరించుటకు బదులు కమిటీల పేరుతో తాత్సారం చేస్తున్నారని నిజామాబాద్‌లో జి.ఎం. ఆఫీసు ఊరు బయట ఉండటం వలన సిబ్బంది సమస్యల పరిష్కారములో మరియు వినియోగదారులకు కూడా ఇబ్బందిగా వున్నది. కావున జి.ఎం. ఆఫీసును ఖాళీగా వున్న టెలిఫోన్ భవన్‌కు మార్చాలని తెలియజేశారు. ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షనులు మన సిబ్బందితో ఇప్పించకుండా ఔట్ సోర్సింగ్ విధానము ద్వారా వరంగల్ పి.జి.ఎం.గారు ఒక కొత్త పద్ధతిని మొదలు పెట్టారు. అది సరికాదని తెలియజేశారు. జిల్లాలలో పెన్షన్ కేసులు నెలల తరబడి పెండింగులో వుంటున్నాయని మరి కొన్ని జిల్లాలలో డిప్యూటేషన్ల పేరుతో అధికారులు పక్షపాతం చూపుతున్నారని తెలియజేశారు. జిల్లా కార్యదర్శులు ట్రాన్స్‌ఫర్ పాలసీపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కా॥ వాసు, జిల్లా కార్యదర్శి నల్గొండ మరియు వారి కార్యవర్గం చక్కటి వాతావరణంలో ఎవ్వరికీ ఇబ్బందులు కలుగకుండా మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిపించుటకు సహకరించినారు. వారికి కృతజ్ఞతలు.

III. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ సమ్మయ్య గారి అధ్యక్షతన తేది. 14-3-2017న జరిగినది. కా॥ రామారావు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్ల విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించుట లేదని, ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్లు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇవ్వడం ద్వారా పని చేస్తున్న సిబ్బందికి పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కిల్ కార్యదర్శి, మరిచయు కా॥ కె. బుచ్చిరెడ్డి, సర్కిల్ ఉపాధ్యక్షులు హాజరై ప్రసంగించారు. చివరిగా సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది.

IV. తేది. 17-3-2017న ట్రాన్స్‌ఫర్ పాలసీ గురించి యాజమాన్యము రెండు గుర్తింపు కలిగిన యూనియన్లతో చర్చలు జరిపారు. వాటిలో ముఖ్యంగా జిల్లాలలో ట్రాన్స్‌ఫర్ అయిన వారిని రెండు సంవత్సరములకే వెనుకకు తీసుకురావాలని, మహిళా ఉద్యోగినులను 40 కి.మీ. లోపే ట్రాన్స్‌ఫర్ చేయాలని మరియు ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియను 31-05-2017లోగా ముగించాలనే దానిపై ఏకాభిప్రాయం ఏర్పడింది.

V. రూల్ 9లో ఆంధ్రా నుండి వెనక్కు వచ్చిన వారి బదిలీలు ముందుగా పూర్తి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. మిగతా రూల్ 8ల విషయంలో ఏప్రిల్ నెలలో నిర్ణయిస్తామని యాజమాన్యం తెలియజేసింది.

VI. తేది. 03-04-2017న ఎస్.టి.ఆర్. సర్కిల్ ఆవిర్భవించినది. ఎస్.టి.ఆర్.లో పనిచేస్తున్న ఉద్యోగులకు నూతన సర్కిల్ ఏర్పాటు చేయుట జరిగినది. దీనిలో తెలంగాణ, ఆంధ్రా, కర్నాటక, తమిళనాడు, కేరళ మరియు చెన్నై రాష్ట్రాలు ఉంటాయి. దీని హెడ్ క్వార్టర్ చెన్నై. పై తెలియజేసిన సర్కిల్‌ల కార్యదర్శులు మరియు జనరల్ సెక్రెటరీ గారు కూడా హాజరై ప్రసంగించారు. నూతన ఎస్.టి.ఆర్. సర్కిల్‌కు కా॥ యు. నర్సింహ్మా మూర్తి జె.ఇ. అధ్యక్షులుగా, కా॥ ఆర్. అంబజగన్ కార్యదర్శిగా, కా॥ సి.పి. సురేందర్ బాబు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. ఈ కార్యవర్గంలో తెలంగాణ నుండి ముగ్గురికి స్థానం లభించినది. వారు కా॥ బి.ఎఫ్. శ్రీనివాస్,టి.టి. మన్యం కొండ, కా॥ ఎస్.కె. కాశీం